
# నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘుపు.

*నవ్వడం ఒక భోగం*
*నవ్వించడం ఒక యోగం*
*నవ్వలేకపోవడం ఒక రోగం*
*- సినీ రచయిత శ్రీ జంధ్యాల.*

## జన్మహక్కు

**ఆఫీసర్** : (కోపంగా) ఈ శనివారం, ఆదివారం మీకెవ్వరికి స్వాతంత్ర్యం ఇవ్వడం లేదు. అందరూ పనికి రావలసిందే!

**ఉద్యోగులలోనుండి ఒకరు**: (వినిపించేంత ధ్వనితో) స్వాతంత్ర్యం నా జన్మహక్కు, అది సాధించి తీరతాను.

**ఆఫీసర్** : ఎవరా అన్నది?

**ఉద్యోగులు** : (ముక్త కంఠంతో) బాల గంగాధర తిలక్.

*** *** ***

## 7 Up

ఓ అమెరికా ప్రయాణికుడు మద్రాసు ఐదు నక్షత్రాల హోటల్‌లో బస చేసాడు. ఓ రోజు రాత్రి రిసెప్షన్‌కి ఫోన్ చేసి 7 Up కావాలి అని అడిగాడు. అక్కడ పనిచేసే కుర్రాడు తనకు తెలిసిన ఇంగ్లీషులో "7 Up? Yes, Sir!" అని సమాధానమిచ్చాడు. శీతల పానీయమైతే రాలేదు కాని, మరుసటి రోజు ఉదయమే 7 గంటలకు Wake up call వచ్చింది.

*** *** ***

## హుండీ

ఓ దేవాలయములో హుండీ మీద పెద్ద పెద్ద అక్షరములలో ఇలా ఉంది.

***"పోయేనాడు ఎలాగూ తీసుకుని పోలేవు. ముందస్తు పంపడానికి మార్గం ఇదే."***




## Silence please!

ఓ ప్రభుత్వ కార్యాలయం చావడిలో "దయచేసి శబ్దము చేయకండి." అని వ్రాసి ఉంది.

ఓ తుంటరి దాని ప్రక్కగా "లేకపోతే మేము నిద్రలేచే ప్రమాదముంది." అని పూర్తి చేసాడు.

*** *** ***

## 911

అమెరికాలో, న్యూయార్క్ నగరంలో ఒక వ్యక్తిని తాగి కారు నడుపుతున్నందుకు పోలీసులు అరెస్ట్ చేసారు. అతని పేరు, చిరునామా మొదలైన వివరములు అతని డ్రైవరు లైసెన్స్ ఆధారముగా తెలుసుకుని, అత్యవస పరిస్థితిలో ఫోన్ చెయ్యడానికి నెంబరు అడిగితే, పీకల దాకా తాగిన ఆ వ్యక్తి తడుముకోకుండా "911" అని సమాధానము చెప్పాడట.

*** *** ***

## వంటిల్లు

ఓ భార్యాభర్తల జంట వారి Wedding anniversary జరుపుకోడానికి ఎక్కడికి వెళ్ళాలా అని ఆలోచిస్తున్నారు.

**భర్త** : ఈ సంవత్సరము ఎక్కడికి వెళ్దాం?

**భార్య** : ఇంతకు ముందు ఎప్పుడూ వెళ్ళని చోటికి వెళ్దాం.

**భర్త** : (నవ్వుతూ) వంటిల్లు అయితే ఎలా ఉంటుంది?

**భార్య** : 

*** *** ***

## ఆలస్యం

ఒకావిడ చెత్త తీసుకెళ్ళే ట్రక్ వెనకాల "ఏయ్! అబ్బాయ్! నేను ఆలస్యమయ్యానా? కాస్త ఆపు" అని అరుస్తూ పరిగెడుతోంది. ఆ అబ్బాయి చెత్త తీసుకెళ్ళే ట్రక్‌ని ఆపుతూ "ఆలస్యమేమీ కాలేదు గాని, త్వరగా దూకు. టైమవుతోంది." అన్నాడట.

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*